Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com  08 బుధవారం, జనవరి 2025  సంపుటి :2  సంచిక: 106  హైదరాబాద్  పేజీలు: 8  రూ.3/-




## బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు

- కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు
- ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటాం
- హైదరాబాద్ బ్రాండ్ కోసం కెటిఆర్ కష్టపడ్డారు
- ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం
- మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ



2లో.

## యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం

### తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం

### హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి7(తెలంగాణవీణ):**

భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ.. తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. పోలీసులను వెంట తీసుకొచ్చి భాజపా కార్యాలయంపై రాళ్లు విసిరారని, పోలీసులు ఇలా వ్యవహరించడం ఎంత వరకు సమంజమని హైదరాబాద్ సీపీని ప్రశ్నించారు. భాజపా తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్లమీద తిరగలేరని హెచ్చరించారు. రోజు రోజుకూ కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ.. నిరాశతో భౌతిక దాడులకు దిగడాన్ని ప్రజలు క్షమించరన్నారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలు, భౌతిక దాడులకు తావు లేదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉందని భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. దాడిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

2లో

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20 వరకు నామినేషన్ల ఉపసంహరణ
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్



## కొరకరాని కొయ్యగా బైడెన్ నిర్ణయాలు





సహజవాయు డ్రిల్లింగ్‌పై ఆంక్షలపై అభ్యంతరం

అధికారంలోకి రాగానే సమీక్షిస్తానన్న ట్రంప్

2లో

## దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

అంతగా డబ్బులెక్కడి నుంచి వచ్చాయో తేలాలి

కెటిఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది

సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్

భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు

2లో.

ఇవాల్టి అడ్డంకులే రేపటి విజయానికి సోపానాలు

నా పునరాగమనం ఎదురుదెబ్బ కంటే బలంగా ఉంటోంది

క్వాష్ పిటిషన్ కొట్టివేత తరవాత ఎక్స్‌లో కెటిఆర్ఎస్ పోస్ట్

## ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటా





**హైదరాబాద్,జనవరి7(తెలంగాణవీణ):**

ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఏసీబీ కేసుపై కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా ఎత్తివేయడంతో ఏ క్షణమైనా కేటీఆర్ అరెస్ట్ పక్కా అంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

2లో

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## చైనా జలఖడ్గంపై దృష్టి పెట్టాల్సిందే!

చైనా ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉంటుంది. పొరుగు దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, ఎదుగుతున్న దేశాలకు ఎసరు పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. కరోనాతో ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన చైనా తన మనుగడ, పెత్తనం కోసం ఎంతకైనా తెగిస్తుందని రుజువు చేసింది. తాజాగా హెచ్‌ఎంపివి వైరస్ కూడా ఇలాంటిదే. కరోనా సమయంలోనూ తమకు సంబంధం లేదని బుకాయించింది. అలాగే ఇప్పుడీ కొత్త వైరస్‌పైనా ప్రపంచాన్ని బుకాయిస్తోంది. ఎలాంటి ప్రాణాంతకం కాదని చెబుతోంది. చైనా తన మార్కెట్ పరిధిని పెంచుకునే ప్రయత్నంలో ఎలాంటి దురాగతాలకైనా పాల్పడుతుందనడానికి ఇవి నిదర్శనాలు. ఇకపోతే ఇప్పుడు చైనాతో అతిపెద్ద ముప్పు ఏర్పడబోతోంది. భారత్, నేపాల్‌లతో చైనా తన సరిహద్దుల ముక్కోణపు కూడలికి బాగా దగ్గరగా యార్లుంగ్ జాంగ్బో నదిపైన, గంగా ఉపనదిపైన టిబెట్‌లో కొత్త డ్యామ్‌ను నిర్మిస్తున్నదని వార్తలు వచ్చాయి. ఈ వార్త కొన్ని సంవత్సరాలుగా వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైంది. నిజానికి ఈ డ్యామ్ నిర్మాణం జరిగితే భారత్ భద్రతకు తీవ్ర ముప్పు ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అలాంటిదేమీ లేదని తాజాగ ఆచైనా ప్రకటించింది. దీంతో భారత్‌కు ఎలాంటి ఉపద్రవం రాదని న మ్మబలికింది. చైనా ప్రభుత్వం బ్రహ్మపుత్రకు టిబెట్ పేరు అయిన యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతాల్లో ఒక జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించింది. జల విద్యుత్ ప్రాజెక్టు యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతంలో ఉంటుంది. హిమాలయ ప్రాంతంలో ప్రధాన ఇరుకైన లోయలో డ్యామ్ నిర్మాణం జరుగుతుంది. అక్కడ నది నాటకీయంగా మలుపు తీసుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవహించి, చివరగా బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. ఆ డ్యామ్ చైనాకు నదీ ప్రవాహంపై నియంత్రణాధికారం కల్పిస్తుందని, ప్రాజెక్టు స్థాయి కారణంగా సరిహద్దు ప్రాంతాలను వరదల్లో ముంచెత్తేందుకు అవకాశం ఇస్తూ, సంక్షోభ సమయాల్లో అధిక మొత్తంలో నీటి విడుదలకు వీలు కల్పిస్తుందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, బ్రహ్మపుత్ర నదిపై చైనా భాగంలో డ్యామ్ నిర్మాణాన్ని ఆమోదించాలన్న తన నిర్ణయాన్ని చైనా సమర్థించుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌ను టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించాలన్న చైనా యోచనపై భయాందోళనలు అనవసరమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ డిసెంబర్ 27న అన్నారు.మెగా ప్రాజెక్టు దిగువ నదీ పరివాహక దేశాలను ప్రభావితం చేయదని, దశాబ్దాల తరబడి అధ్యయనాల ద్వారా వాటి భద్రత ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సరి చేయడమైందని మావో నింగ్ స్పష్టం చేశారు, 137 బిలియన్ డాలర్ల ప్రాజెక్టును టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దు పొడుగునా పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయ ప్రాంతంలో నిర్మిస్తున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద డ్యామ్ ప్రభావం పల్లపు ప్రాంతాలపై పడదని ఆమె చెప్పారు. ఆ డ్యామ్‌ను ఉపగ్రహ చిత్రాల ఆధారంగా దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం నియంత్రణ కు చైనా ఉపయోగించుకోవచ్చు. చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్‌హువా వార్తా సంస్థ ఉటంకించిన అధికార ప్రకటన ప్రకారం, తుదకు 2024 డిసెంబర్ 25న అన్ని సందేహాలను పరిహరిస్తూ వెలువరించింది. ఇప్పుడు భారత్ అభ్యంతరం చెప్పడంతో అంతగా భయపడాల్సిన అవసరం లేదని అంటోంది. సీమాంతర నదుల అభివృద్ధి పట్ల చైనా ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటున్నట్లు, టిబెట్‌లో జలవిద్యుత్ అభివృద్ధిపై దశాబ్దాల పాటు అధ్యయనం చేసినట్లు, ప్రాజెక్టు భద్రతకు, పర్యావరణ, వాతావరణ పరిరక్షణకు సముచిత చర్యలు తీసుకున్నట్లు మావో నింగ్ చెబుతున్నా నమ్మశక్యంగా లేవు. భారత సరిహద్దుకు సమీపంగా టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ యుఎస్ డాలర్లు విలువ చేసే భూగ్రహంపై అతిపెద్ద మౌలిక వసతుల ప్రాజెక్టుగా పేర్కొంటున్న ప్రపంచంలోనే ప్రతిపాదిత అతిపెద్ద డ్యామ్ నదీ పరివాహక దేశాలు భారత్, బంగ్లాదేశ్‌లలో ఆందోళనలు కలిగిస్తోంది. డ్యామ్‌పై మొత్తం పెట్టుబడి ఒక ట్రిలియన్ యువాన్లు (137 బిలియన్ డాలర్లు) దాటిపోగలదు. ప్రపంచంలోనే అతిపెద్దదిగా పరిగణిస్తున్న చైనా సొంత త్రీ గాడ్జెస్ డ్యామ్ సహా ఈ గ్రహంపై ఏ ఇతర ఒక్క మౌలికవసతుల ప్రాజెక్టు ఖర్చును మరుగుజ్జును చేస్తుంది. హిమాలయ పర్వత ప్రాంతంలో ఒక భారీ లోయలో డ్యామ్‌ను నిర్మించడమన్నది పొరుగున ఉన్న మనపై జలయుద్ధ ట్యాంకును ఎక్కు పెట్టడమే. కైలాస శిఖరం నుంచి టిబెట్ మీదుగా భారత్, బంగ్లాదేశ్‌లకు పేర్ల మార్పుతో ప్రవహిస్తున్న నదిపై మెగా డ్యామ్‌ల నిర్మాణం గురించి పోటాపోటీగా వ్యవహరిస్తున్నా రెండు దేశాలు సీమాంతర నదులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు 2006లో నిపుణుల స్థాయి యంత్రాంగం ను ఏర్పాటు చేశాయి. దాని కింద వరద కాలాల్లో బ్రహ్మపుత్ర నది, స్లటెజ్ నదికి సంబంధించి జలప్రవాహ సమాచారాన్ని భారత్‌కు చైనా అందజేస్తున్నది. సరిహద్దు అంశానికి సంబంధించి భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు ఎన్‌ఎస్‌ఎ అజిత్ దోవల్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి మధ్య డిసెంబర్ 18న బీజింగ్‌లో జరిగిన చర్చల్లో సీమాంతర నదుల డేటా పంచుకోవడమైంది. సీమాంతర దేశాలపై దూకుడుగా వ్యవహరించేందుకు తన డ్యామ్‌లను ఉపయోగించుకుంటున్న చరిత్ర చైనాది. ఏడాది పొడుగునా వర్షపాతంలో గణనీయమైన పెరుగుదల ఉన్నది. జూలై, సెప్టెంబర్ మధ్య గరిష్ఠంగా ఉంటుంది. బ్రహ్మపుత్ర నది రెండు అధిక నీటిమట్టం సీజన్‌లను చూస్తుంటుంది.

మొదటిపేజీ తరువాయి

# బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు

**హైదరాబాద్,జనవరి7(తెలంగాణవీణ):**

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్‌ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు.కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నరు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది. గతంలో అరెస్టయి కేటీఆర్ వరంగల్ జైల్లో ఉన్నారు. గ్రీన్‌కోకి రూపాయి లబ్ది చేయనప్పుడు వారు ఎందుకు మాకు తిరిగి డబ్బులు ఇస్తారు. అదే గ్రీన్‌కో కంపెనీ ఫార్ములా-ఈ రేసు నిర్వహణలో భారీగా నష్టపోయింది ఇలాంటి పరిస్థితుల్లో వారి నుంచి డబ్బులు వచ్చాయనడం అర్థరహితం' అని హరీశ్ రావు అన్నారు. న్యాయస్థానాలపై మాకు గౌరవం ఉంది. విచారణకు సహకరిస్తాం. ఇప్పటికే విచారణ కోసం కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి కూడా వెళ్లారు. ఈ నెల 9న విచారణకు హాజరవుతారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి ప్రజల దృష్టి మరల్చారని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. రైతు భరోసాను రూ.15వేల నుంచి రూ.12వేలకు తగ్గించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే ఆయనపై కేసులు పెడుతున్నారు. ఇంకా చాలా మంది నేతలపై రేవంత్ రెడ్డి కేసులు పెడుతారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలు, అక్రమ కేసులకు భయపడేది లేదు. అరెస్టులు మాకు కొత్త కాదు. దీనిపై న్యాయవాదుల సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడుతాం. హైకోర్టు తీర్పు కాపీ పూర్తిగా పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. ఈ కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికొస్తారు' అని హరీశ్ రావు వెల్లడించారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో రూపాయి అవినీతి కూడా జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం చేయాలని కేటీఆర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

**న్యూఢిల్లీ, జనవరి 7 (తెలంగాణవీణ):**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహారణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటా

**హైదరాబాద్,జనవరి7(తెలంగాణవీణ):**

ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఏసీబీ కేసుపై కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా ఎత్తివేయడంతో ఏ క్షణమైనా కేటీఆర్ అరెస్ట్ పక్కా అంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటామని అన్నారు. అబద్ధాలు తనను దెబ్బతీయలేవన్నారు. కుట్రలతో తన నోరు మూయించలేరని.. ఇవాల్టి అడ్డంకులే రేపటి విజయానికి సోపానాలు అని ట్వీట్ చేశారు. న్యాయం కోసం పోరాటం సాగిస్తామని.. త్వరలోనే ప్రపంచానికి వాస్తవాలు తెలుస్తాయని మాజీ మంత్రి అన్నారు. 'నా పునరాగమనం ఎదురుదెబ్బ కంటే బలంగా ఉంటుంది. అబద్ధాలు నన్ను విచ్ఛిన్నం చేయవు. నీ మాటలు నన్ను తగ్గించవు. మీ చర్యలు నా దృష్టిని మరుగుపరచవు. కోపోద్రిక్తత నన్ను నిశ్శబ్దం చేయదు! నేటి అడ్డంకులు రేపటి విజయానికి దారి తీస్తాయి.. సత్యం కాలంతో పాటు ప్రకాశిస్తుంది! నాకు మన న్యాయవ్యవస్థపై గౌరవం ఉంది. న్యాయం గెలుస్తుందని నా అచంచలమైన నమ్మకం. సత్యం కోసం నా పోరాటం కొనసాగుతుంది, త్వరలో ప్రపంచం కూడా దానికి సాక్ష్యమివ్వనుంది' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్టు చేశారు. కేటీఆర్ చేసిన ఈ ట్వీట్ ఆసక్తికరంగా మారింది. జైలుకు వెళ్ళటానికి కేటీఆర్ మానసికంగా సిద్ధమయ్యారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

మొదటిపేజీ తరువాయి

# కొరకరాని కొయ్యగా బైడెన్ నిర్ణయాలు

**వాషింగ్టన్,జనవరి7(తెలంగాణవీణ):**

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్షుడిగా తన చివరి సమయంలో తీసుకున్న అధికారిక నిర్ణయాలు, చర్యలతో పరిపాలనను, అధికార బదిలీని కష్టతరం చేశారని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. తాను అధికారం స్వీకరించడానికి ముందే ఎన్ని కష్టతరమైన మార్పులు సాధ్యమో అన్నీ చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయవ్యవస్థలో ఇలా జరగడం మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. ఖరీదైన, అర్థంలేని పరిపాలనా ఉత్తర్వులు ఇచ్చి గ్రీన్ న్యూ స్కామ్, ఇతర రకాలుగా డబ్బును వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఉత్తర్వుల విషయంలో అమెరికా ప్రజలు భయపడాల్సిన పనిలేదని, తాను అధికారం చేపట్టగానే వాటిని తొలగిస్తానన్నారు. తన పరిపాలనలో అమెరికాను మరింత శక్తివంతమైన దేశంగా నిలబెడతానన్నారు. ఇప్పటికే తాము రూపొందించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ ద్వారా ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాగా అమెరికా తీర ప్రాంతంలో చమురు, సహజవాయువు కోసం చేసే డ్రిల్లింగ్‌ను బైడెన్ నిషేధించారు. కాలిఫోర్నియా, ఒరెగాన్, తూర్పుగల్ఫ్ ఆఫ్ మెక్సికో మొదలైన ప్రదేశాల్లో 625 మిలియన్ ఎకరాల తీర ప్రాంతంలో ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్‌లు చేపట్టకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. దేశీయ ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని వాగ్దానం చేసిన ట్రంప్ ప్రమాణస్వీకారం చేయడానికి కొద్ది రోజుల ముందు బైడెన్ ఈ చర్యలు తీసుకోవడం గమనార్హం. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికను అమెరికా కాంగ్రెస్ సోమవారం లాంఛనంగా ధ్రువీకరించింది. గొప్ప ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని కాంగ్రెస్ ధ్రువీకరించడం చరిత్రలో పెద్ద పరిణామమని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్‌పై పోటీచేసి ఓడిపోయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆయన విజయాన్ని ధ్రువీకరించే లాంఛనప్రాయ క్రతువుకు అధ్యక్షత వహించారు. అధికార బదలాయింపు శాంతియుతంగా జరిగేలా చూడడం తన పవిత్ర కర్తవ్యమని ఆమె ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ఎంతటి సున్నితమైనదో చూస్తున్నామని, అధికార మార్పిడి సాఫీగా పూర్తయ్యేందుకు అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వీలైనన్ని ఇబ్బందులు సృష్టించే పనిలోపడ్డారు ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్. తాజాగా ట్రంప్ లక్ష్యమైన గ్యాస్, చమురు డ్రిల్లింగ్ పనులు ముందుకువెళ్లకుండా ఆయన ఏకంగా 75 ఏళ్ల నాటి ఓ చట్టాన్ని తెర పైకి తీసుకొచ్చారు. అమెరికా సముద్ర జలాల్లో దాదాపు 62 కోట్ల ఎకరాల ప్రదేశాన్ని ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి కాపాడేందుకు దీనిని వాడనున్నారు. ఈ విషయాన్ని సోమవారం శ్వేతసౌధం ప్రకటించింది. శిలాజ ఇంధన ఉత్పత్తిని పెంచాలన్న ట్రంప్ ప్లాన్ అమలును ఇది మరింత జఠిలం చేయనుంది. 1953 ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్ ల్యాండ్ యాక్ట్ ఇందుకోసం బైడెన్ వాడుతున్నారు. దీని ప్రకారం చమురు, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్‌ను పూర్తిగా మినహాయించే అధికారం అధ్యక్షుడికి లభిస్తుంది. తూర్పు, పశ్చిమతీరాలు, తూర్పు గల్ఫ్ మెక్సికో, అలాస్కాలోని ఉత్తర బేరింగ్ సముద్రం వంటివి వీటి కిందకు వస్తాయి. అంతేకాదు.. అసలు ఈ చట్టం తర్వాత వచ్చే అధ్యక్షుడికి దానిని అడ్డుకొనే శక్తిని ఇవ్వదు. దీనిని ఆపాలంటే ట్రంప్ మళ్లీ కాంగ్రెస్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. 'తాజాగా వారు అనుకొన్నచోట్ల డ్రిల్లింగ్ చేస్తే.. కోలుకోలేనంత నష్టం వాటిల్లుతుంది. వాస్తవానికి అమెరికా ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి అది అనవసరం. రిస్క్ చేయాల్సినంత విలువైందేమీ కాదు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాలను వాతావరణ మార్పులు ప్రభావితం చేస్తున్నాయి. మనం క్లీన్ ఎనర్జీ ఆర్థికవ్యవస్థ దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ తీరాలను మన పిల్లలు, మనవళ్ల కోసం సంరక్షించి తీరాల్సిందే. కాలిఫోర్నియా నుంచి ఎ÷-లోరిడా వరకు రిపబ్లికన్లు, డెమోక్రట్ గవర్నర్లు, కాంగ్రెస్ సభ్యులు, తీరప్రాంత ప్రజలు ఏకతాటిపైకి వచ్చి చమురు, సహజవాయు డ్రిల్లింగ్ నుంచి తీరాలను రక్షించడానికి ఏకతాటి పైకి రావాలి' అని జోబైడెన్ పిలుపునిచ్చారు. దీనిపై ట్రంప్ కార్యవర్గంలోని ప్రెస్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించనున్న కరోలైన్ లెవిట్టీ స్పందిస్తూ.. దీనిని అమెరికా ప్రజలపై అవమానకర ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. చమురు వెలికితీతలో బైడెన్ విఫలమయ్యారని అభివర్ణించారు

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డా.పెండెం. నాగభూషణం

**తెలంగాణ వీణ**

**కుత్బుల్లాపూర్ :**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ కు చెందిన డా. పెండెం. నాగభూషణం ఎన్నికయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ డా. పెండెం. నాగభూషణం కి తెలంగాణ రాష్ట్ర కమిటీ లో సహాయ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రానిఅందజేశారు. ఈసందర్భంగాడా. పెండెం. నాగభూషణం మాట్లాడుతూ నియామక పత్రం అందజేసినందుకు చాలా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అప్పం శ్రీనివాసరావు గారు,సామల వెంకటేశం గారు, ఒడిచేర్ల మారుతి గారు, వల్లకాటి శ్రీను గారు, విష్ణు గారు, గోవర్ధన్ గారు, ఆంజనేయులు గారు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






## పుట్టినరోజువేడుకల్లో పాల్గొన్న జర్నలిస్ట్ నాగార్జున

**తెలంగాణ వీణ, చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామం నడిగోప్ప బలరాం కళ్యాణిల కూతురు షణ్ముఖి బర్త్డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తాతయ్య నర్సింలు ,నాయనమ్మ వెంకటలక్ష్మి, పెద్దమ్మ లావణ్య,తాతమ్మ లక్ష్మి, ఆంజనేయులు, లతా, బాలమని, సంగయ్య, మన్నెమ్మ,కుమార్, లక్ష్మి ,శ్రీకాంత్,అనిల్, రవి, కృష్ణ, ముఖేష్, మామయ్య స్వామి, అమ్మమ్మలు పిన్నిలు బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.








# చర్లపల్లిలో 'గ్రాండ్ ఇండస్ట్రీయల్ కాన్‌క్లేవ్'

## - ప్రత్యేక ఉత్పత్తులతో ఆకట్టుకున్న ఎక్స్‌పో







**తెలంగాణవీణ , హైదరాబాద్ :**

బీఎన్ఐ గ్రాండ్, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా ఆధ్వర్యంలో చర్లపల్లి పారిశ్రామిక సంఘం హాలులో 'గ్రాండ్ ఇండస్ట్రియల్ కాన్క్లేవ్' నిర్వహించారు. ఈ కాన్‌క్లేవ్‌లో 'ఎంట్రప్రెన్యూర్‌షిప్ 2.0 %-% చాలెంజెస్, ఆపర్చ్యునిటీస్ వే అహెడ్' అనే అంశంపై ప్రత్యేకమైన ప్యానల్ చర్చ జరిగింది. ఈ చర్చలో మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) రంగంలో వ్యాపార వృద్ధి, వ్యూహాలు అన్వేషించడంపై దృష్టి సారించారు. ఈ ప్రతిష్టాత్మక ప్యానల్‌లో హైదరాబాద్ అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ జే శ్రీనివాస్, ఈఎస్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ మహేష్ నారాలా, నిచ్‌బ్రెయిన్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో లక్ష్మీ నరసింహామూర్తి, బిజ్‌రైట్స్ ఐపీ పార్టనర్స్ ఎల్ఎల్‌పీ వ్యవస్థాపకుడు వీ రాజేష్, బ్రిడ్జ్‌గ్యాప్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు విపిన్ సింగ్, దియోస్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు సందీప్ రెడ్డి, సింఫిన్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు హరి సూర్య తదితరులు పాల్గొన్నారు. ఈ చర్చను ప్రముఖ మోడరేటర్, లిటిల్ స్పార్క్స్ గ్లోబల్ వ్యవస్థాపకుడు టీ సతీష్ కుమార్ సమర్థవంతంగా నడిపించారు. ఈ కార్యక్రమంలో టీజీఐసీ మెడ్చల్ సిద్ధిపేట జోనల్ మేనేజర్ ఎం అనురాధ, చర్లపల్లి పారిశ్రామిక ప్రాంత అధ్యక్షుడు గోవింద రెడ్డి, సీఐఏ కార్యదర్శి కే చంద్రశేఖర్ రెడ్డి, బీఎన్ఐ గ్రాండ్ వైస్ ప్రెసిడెంట్ రఘువర్, బీఎన్ఐ గ్రాండ్ కార్యదర్శి ప్రశాంత్ గార్లపాటి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ జే శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక భద్రతా సంస్థగా పేరుగాంచిందన్నారు. ఎనిమిది కోట్ల క్రియాశీల సభ్యులకు సేవలు అందిస్తుందని చెప్పారు. మా నిధి రూ. 25 లక్షల కోట్లుగా ఉందన్నారు. ఇది తెలంగాణ బడ్జెట్ కంటే పది రెట్లు ఎక్కువ అన్నారు. నిజానికి.. తెలంగాణ ప్రభుత్వాన్ని మా వడ్డీతోనే నడిపించవచ్చన్నారు. ప్రజలకు అత్యంత పారదర్శకంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఇది ఒక ప్రత్యేక భద్రతా సంస్థ అన్నారు. వ్యాపార వర్గాలకు నా విజ్ఞప్తి ఏమిటంటే, పీఎఫ్‌ను సంస్థలపై పన్నుల భారంగా చూడకుండా, వృద్ధాప్యానికి సహాయపడే సంక్షేమ చట్టంగా గుర్తించాలని చెప్పారు. ఇప్పుడు క్లెయిమ్ సెటిల్‌మెంట్ మూడు రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా ఐఏఎల్ఏ చైర్మన్ జే రోషి రెడ్డి మాట్లాడుతూ చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో 1500 పైగా మైక్రో, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. మాకు అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. కానీ వాటిని ఎదుర్కొంటూ విజయవంతంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజన షా మాట్లాడుతూ చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో పారిశ్రామికవేత్తల కోసం అద్భుతమైన మౌలిక సదుపాయాలు కలవన్నారు. ఇలాంటి మౌలిక సదుపాయాలు ఉంటే వ్యాపారం మరింత సులభంగా చేయవచ్చని తెలిపారు. ఇది నలభై వేల కుటుంబాలపై సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. బీఎన్ఐ అనేది విజయవంతమైన, విశ్వసనీయమైన వ్యాపార యజమానులతో కూడిన ఒక సంస్థ అన్నారు. బీఎన్ఐ సభ్యులంతా కలిసి మరిన్ని వ్యాపార యజమానులకు సహాయం చేయడం, పరస్పర ఎదుగుదలకు భాగస్వాములుగా మారడం, వ్యాపారాలు విస్తరించడం కోసం పని చేస్తున్నారని తెలిపారు. బీఎన్ఐ గ్రాండ్ అధ్యక్షులు వంశీ కృష్ణ మాట్లాడుతూ వ్యాపారవేత్తలుగా గొప్ప ఆలోచనలు,




ఉత్పత్తులను కలిగి ఉంటామన్నారు. కానీ వాటిని ఎలా మార్కెట్ చేయాలో తెలియదన్నారు. బీఎన్ఐ గ్రాండ్ చాప్టర్ ఈ చర్లపల్లి ప్రాంతానికి రావడం సంతోషంగా ఉందన్నారు. మా వ్యాపారాలను వినియోగదారులకు ప్రదర్శించడానికి ఇదొక అద్భుతమైన అవకాశం అన్నారు. మీరా ఈవెంట్స్‌కు చెందిన కెప్టెన్ ఆనంద్ దండపాని మాట్లాడుతూ ఎంట్రప్రెన్యూర్ ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించామని, అధిగమించడానికి ఉన్న మార్గాలను అన్వేషించామని తెలిపారు. టెక్నాలజీ వినియోగం, బ్రాండింగ్ తదితర అంశాలను విస్తృతంగా చర్చించామని చెప్పారు. చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని పారిశ్రామికవేత్తలతో సహకార అవకాశాలను అన్వేషించడమే మా లక్ష్యమన్నారు. కాన్‌క్లేవ్‌కు చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతం, పరిసర పారిశ్రామిక కేంద్రాల నుంచి వెయ్యికి పైగా ఉద్యోగులు హాజరయ్యారు. ఆసక్తికరమైన సెషన్లు, ముఖ్యమైన ఉపన్యాసాలు, ఇంటరాక్టివ్ ప్యానల్ చర్చలు జరిగాయి. ఈ ఈవెంట్ మీరా ఈవెంట్స్ అధినేత కెప్టెన్ ఆనంద్ దండపాణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బీఎన్ఐ గ్రాండ్ చాప్టర్‌కు చెందిన 108 మంది సభ్యులు నిర్వహించిన ఎక్స్‌పో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ఎక్స్‌పోలో ప్రత్యేక ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించారు. టెక్నాలజీకి సంబంధించిన క్లౌడ్ సేవలు, హెచ్‌ఆర్ సాఫ్ట్‌వేర్, కంప్యూటర్లు, యాక్సెసిరీస్, కాపీహక్కు సేవలు, కార్పొరేట్ వీడియోగ్రఫీ, మానవ వనరుల సేవలు, అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ వంటి ప్రొఫెషనల్ సేవలు, రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించిన విల్లాలు, ప్రిఫాబ్ సొల్యూషన్లు, ఎలివేటర్లు, డ్రై మిక్స్ ఉత్పత్తి, జనరేటర్లు, ఫర్నిచర్, కార్పొరేట్ గిఫ్ట్‌లు వంటి కార్పొరేట్ అవసరాలు, కరెన్సీ ఎక్స్ఛేంజ్, ఇన్సూరెన్స్, ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్, డెంటల్ సేవలు వంటి ఇతర ఆఫరింగ్స్ ఇందులో భాగం అయ్యాయి. ఈ ఎక్స్‌పో వ్యాపారులకు కనెక్ట్ అవ్వడానికి, సహకరించడానికి, అవకాశాలను అన్వేషించడానికి ఒక వేదికను అందించడంలో కీలక పాత్ర పోషించింది.

# బీజేపీ దిగజారుడు రాజకీయాలు చేస్తుంది.

### విలువలతో కూడిన రాజకీయం కేంద్ర బీజేపీ చేయకపోవడం దురదృష్టకరం

### భారత్ మాతా కీ జై అని నినాదాలు చేసే బీజేపీ నేతలు...

### ప్రియాంక గాంధీ నీ కించపరిచే విధంగా మాట్లాడిన మీ మాజీ ఎంపీ బిదురి మాట్లాడారు

### భారత్ మాతా కి జై అనే బీజేపీ నేతలు... మా నాయకురాలు ప్రియాంక గాంధీ నీ అవమానిస్తే ఊరుకోం

### పి సి సి వర్కింగ్ ప్రెసి డెంట్ జగ్గారెడ్డి.

**తెలంగాణ వీణా హైదరాబాద్**

. విలువలతో ..అహింసా మార్గం లో రాజకీయాలు చేసే ప్రియాంక గాంధీ కుటుంబం పై మీ మాజీ ఎంపీ వ్యాఖ్యలు తప్పు పట్టాల్సింది పోయి.సమర్ధించుకుంటున్నారు.ప్రియాంక గాంధీ మీద మీ నాయకుడి వ్యాఖ్యలు చూసి టెంప్ట్ అయ్యి యూత్ కాంగ్రెస్ నేతలు దాడి చేశారని పి సీ సీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గాంధీ భవన్ లో మీడియా తొ మాట్లా డారు. మేము దాన్ని సమర్ధించము... పార్టీ కూడా దాన్ని ఖండించింది.మా పిసిసి యూత్ కాంగ్రెస్ దాడి ఖండించారన్నారు.కానీ బండి సంజయ్..కిషన్ రెడ్డి లు బీజేపీ కార్యకర్తల్ని రెచ్చగొట్టి దాడులు చేయించారని.దాడులు చేస్తాం అంటున్నారు... రెచ్చగొడితే మా వాళ్ళు రెచ్చిపోతే.ఎలా ఉంటది సరిస్థితి.అసలు తప్పు ఎవరిది. చెప్పండి.అని మీడియా ముందు ప్రశ్నించారు.డిల్లీలో మీ పార్టీ నేత ప్రియాంక గాంధీ పై అనుచితంగా మాట్లాడక పోయి ఉంటే... మీ పార్టీ కార్యాలయం కి మా వాళ్ళు వచ్చే వాళ్ళు కాదన్నారు.మాటలు అనేది మీరే... రెచ్చగొట్టి మీరే.. దాడులు చేసేది




మీరే..భారత్ మాతా కి జై అనే మీరు... భారత్ మాతా బిడ్డ ప్రియాంక మీద చేసిన వ్యాఖ్యలు మీరు సమార్ధించుకుంటున్నారుఇదా మీ పద్ధతి.అని ప్రశ్నించారు.మీరు అంత పెద్ద తోపులా.మీరు రెచ్చగొడితే మా వాళ్ళు కూడా రెచ్చిపోతారు.అన్నారుమా బలం ముందు మీ బలం సరిపోతుందా..?మేము ఎప్పుడైనా బీజేపీ మహిళా నేతలను కించపరిచామా.అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.బీజేపీ దిగజారుడు రాజకీయాలు చేస్తుంది. విలువలతో కూడిన రాజకీయం కేంద్ర బీజేపీ చేయకపోవడం దురదృష్టకరం భారత్ మాతా కీ జై అని నినాదాలు చేసే బీజేపీ నేతలు... ప్రియాంక గాంధీ నీ కించపరిచే విధంగా మాట్లాడిన మీ మాజీ ఎంపీ బిదురి మాట్లాడారు.భారత్ మాతా కి జై అనే బీజేపీ నేతలు... మా నాయకురాలు ప్రియాంక గాంధీ నీ అవమానిస్తే ఊరుకోం..అన్నారు విలువలతో ..అహింసా మార్గం లో రాజకీయాలు చేసే ప్రియాంక గాంధీ కుటుంబం పై

మీ మాజీ ఎంపీ వ్యాఖ్యలు తప్పు పట్టాల్సింది పోయి..సమర్ధించుకుంటున్నారు.ప్రియాంక గాంధీ మీద మీ నాయకుడి వ్యాఖ్యలు చూసి టెంప్ట్ అయ్యి యూత్ కాంగ్రెస్ నేతలు దాడి చేశారు.మేము దాన్ని సమర్ధించము... పార్టీ కూడా దాన్ని ఖండించిందన్నారు.మా పిసిసి యూత్ కాంగ్రెస్ దాడి ఖండించారు.కానీ బండి సంజయ్..కిషన్ రెడ్డి లు బీజేపీ కార్యకర్తల్ని రెచ్చగొట్టి దాడులు చేయించారు.ఇది ఎంతవరకు సమంజసమని జగ్గారెడ్డి మండిపడ్డారు.

08 బుధవారం, జనవరి 2025

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

హైదరాబాద్

## తార్నాక జంక్షన్ ఓపెనింగ్ ఎవరికోసం...ఎందు కోసం....

### టెంపుల్ సాయి

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

గతంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉన్న కారణంగానే తార్నాక జంక్షన్ ను ట్రాఫిక్ పోలీసులు మూసివేసి వేయడం జరిగిందని ఇప్పుడు హడావుడిగా తిరిగి జంక్షన్ ను ప్రారంభించడంలో అర్థం ఏముందని తార్నాక డివిజన్ కు చెందిన టెంపుల్ సాయి ప్రశ్నించారు. తార్నాక చౌరస్తాలో గతంలో తీవ్రంగా ట్రాఫిక్ సమస్య ఉండేదని యూటర్న్ కారణంగా ఈ ట్రాఫిక్ సమస్య తొలగిందన్నారు. ఎవరో కొందరు ఫిర్యాదు చేసిన కారణంగా ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఉన్న జంక్షన్ ను తిరిగి ప్రారంభిస్తే వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. నగరంలో జంక్షన్ల వద్ద ట్రాఫిక్ ను మళ్ళించి యూటర్న్ తీసుకోవడంతోనే ట్రాఫిక్ సమస్య పరిష్కారం జరిగిందని ఇక్కడ కూడా అదే అధికారులు చేయడం జరిగిందన్నారు. తిరిగి మరోసారి జంక్షన్ ను ప్రారంభిస్తే ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని ఆయన పేర్కొన్నారు ఈ విషయంలో ట్రాఫిక్ ఉన్నతాధికారులు పునః పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ప్రభుత్వ సలహాదారులు హర్ కర వేణుగోపాలరావు కలిసిన శ్రీరామ్ శివకుమార్

**తెలంగాణ వీణ, హైదరాబాద్....**

ప్రోటోకాల్, పౌర సంబంధాల ప్రభుత్వ సలహాదారులు హర్ కర వేణుగోపాలరావు మర్యాద పూర్వకంగా ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ కలిశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ శివకుమార్ ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




## మరోసారి గురుకులంలో ఫుడ్ పాయిజన్

### 23 మంది విద్యార్థుల అస్వస్థత

**హైదరాబాద్,జనవరి 7 (తెలంగాణవీణ):**

రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ పరంపర కొనసాగుతూనే ఉంది. సీఎం, మంత్రులు గురుకులాల బాట పట్టినా విద్యార్థుల హాస్టల్స్‌లో ఎలాంటి మార్పులు రావడం లేదు. రోజు రోజుకు విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతూ పిట్టల్లా రాలిపోతున్నారు. తాజాగా కరీంనగర్ పట్టణం శర్మ నగర్‌లోని మహాత్మా జ్యోతిబాఫూలే గురుకుల పాఠశాలలో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. రాత్రి 12గంటలకు విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో 19 మందిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, రాష్ట్రంలోని గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మెస్‌చార్జీలు పెంచి, నాణ్యమైన భోజనం పెడుతున్నాక కూడా విద్యార్థులు ఎందుకు దవాఖానల పాలవుతున్నారో ప్రభుత్వం చెప్పాలని నిలదీస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఓ వెలుగు వెలిగిన గురుకులాలు కాంగ్రెస్ పాలనలో మృత్యు కుహరాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## సోషల్ ఆక్టివిస్తు పాల్కంపల్లి మధుబాబు ఆధ్వర్యంలో రోడ్లపై గుంతల పూడ్చివేత

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక మున్సిఫల్ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో అంతర్గత రోడ్లపై ఏర్పడిన గుంతలను జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పూడ్చివేత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు స్థానిక సోషల్ ఆక్టివిస్టు పొల్కంపల్లి మధు బాబు ఈ సమస్యపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గుంతల మయమైన రోడ్లతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారని తెలియజేశారు. ఈ మేరకు స్పందించిన అధికారుల ఆదేశాలతో మంగళవారం జీహెచ్ఎంసీ సిబ్బంది శాంతినగర్, లాలాపేట తదితర ప్రాంతాల్లోని అంతర్గత రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చివేశారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. దీనిపై సోషల్ ఆక్టివిస్టు మధు, స్థానికులు నర్సింగరావు, శ్రీనివాస్, చిన్నా తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు, వాహనదారులకు రోడ్లపై ఏలాంటి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.



## స్పీడ్ స్కేటింగ్ జాతీయ పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులు..

**తెలంగాణవీణ, కుషాయిగూడ**

ఈనెల 31న మధురైలో జరగనున్న స్పీడ్ స్కేటింగ్ జాతీయ పోటీలకు విద్యార్థులు అర్హత సాధించారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కాపుల లేక్ వద్ద గల స్కేటింగ్ స్టేడియంలో నిర్వహించిన స్పీడ్ స్కేటింగ్ పోటీలలో విద్యార్థులు జాతీయ స్థాయిలో పాల్గొనడానికి అర్హత సాధించారు. హైదరాబాద్ స్కేటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో కాప్రా లో నిర్వహించిన వెరిటాస్ సైనిక్ స్కూల్ విద్యార్థులు 5 గోల్డ్ మెడల్స్ ఏడు సిల్వర్ మెడల్స్, రజతం పథకాలను సాధించారు. జాతీయ స్థాయికి విద్యార్థులను తయారుచేసిన ఘనత విద్యార్థుల పట్టుదలకు కృషికి కోచ్ల పరిశ్రమకు తార్కానమని సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ వినోద్ కుమార్ బంగ పేర్కొన్నారు. జాతీయస్థాయిలో సైతం విద్యార్థులు పథకాలను సాధించడం కోసం కృషి చేస్తున్నామని తెలంగాణ స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తరుణ్ కిషోర్ పేర్కొన్నారు. చైర్మన్ ఆదిశేషారెడ్డి శ్రీకర్ వైస్ ప్రిన్సిపల్ మానస చౌదరి కేటింగ్ కోచ్ పవన్ కళ్యాణ్ లో మెడల్స్ సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.




## రన్నింగ్ కు వయసుతో సంబంధం లేదు:మోహన్ రెడ్డి

**తెలంగాణ వీణ/నాచారం:**

రన్నింగ్ కు వయసుతో సంబంధం లేదు అని మోహన్ రెడ్డి తన 70 ఏళ్ల వయసులో మూడు బంగారు పతకాలు సాధించి నిరూపించారు అని శాంతి వనం రన్నర్స్ సభ్యులు తెలిపారు. శాంతివనం పార్కులో శాంతివనం రన్నర్స్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి లో నిర్వహించిన 11 వ స్టేట్ లెవెల్ నేషనల్ మాస్టర్ అథ్లెట్ లో మూడు బంగారు పథకాలు సాధించిన మోహన్ రెడ్డి ని పూల మాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాంతివనం రన్నర్ సభ్యులు కట్ట శేఖర్, సోమేశ్, సంతోష్, రాజశేఖర్ రెడ్డి,అంకటి మహేందర్,అనిల్ రెడ్డి, నరసింహులు నాయక్,ఉప్పల్ రన్నర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామం చేసి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. మనిషి తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించారు దానికి ఒక ఉదాహరణ మోహన్ రెడ్డి. కాబట్టి ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని విధిగా వ్యాయామం చేయాలి అన్నారు. ఇలాంటి మరెన్నో సామాజిక కార్యక్రమాలు శాంతివనం రన్నర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు.



## పార్ములా కార్ కేసులో ఎపిలో లింకులు

### మచిలీపట్నంలో ఎసిబి సోదాలు

**అమరావతి,జనవరి7(తెలంగాణవీణ:**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఏసీబీ అధికారులు ఫార్ములా ఈ రేసు కేసులో దూకుడు పెంచారు. ఫార్ములా-ఈ కేసులో పలుచోట్ల ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి సోదాలు చేపట్టారు. ఈ కేసుతో ఆంధ్రప్రదేశ్‌తోనూ లింక్ ఉందని అధికారులు గుర్తించారు. దీంతో ఏసీబీ అధికారులు మంగళవారం ఏపీకి వెళ్లి సోదాలు నిర్వహించారు. పలు కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి కీలక డాంక్యుమెట్లను స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## హైకోర్టు తీర్పుతో కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమైంది.

### కేటీఆర్ మాటలనహైకోర్టు విశ్వసించలేదు..

### పరిగి ఎమ్మెల్యే రామ్మెహన్ రెడ్డి

**తెలంగాణా వీణా హైదరాబాద్**

అవినీతి జరగలేదని కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ చేసిన వాదనను కోర్టు తోసిపుచ్చింది.

హైకోర్టు తీర్పు తో కేటీఆర్ కు అరెస్ట్ భయం పట్టుకుందని పరిగి ఎమ్మెల్యే రామ్మెహన్ రెడ్డి గాంధీ భవన్ లో మీడియా తొ మాట్లాడారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగం గానే కేసు పెట్టారని హరీష్ రావు గగ్గోలు పెడుతున్నారు. 55 కోట్ల రూపాయలను విదేశీ కంపెనీల కు అప్పనంగా అప్పగించి దొరికిపోయి ఇంకా బుకాయిస్తున్నారని. తూపేల్ కేసు , లొట్టపీసు కేసు అని వాగుతున్న మీరు సుప్రీం కోర్టు కు ఎందుకు వెళ్తున్నారు. అని ప్రశ్నించారు. విచారణ కు హాజరు కావడానికి కూడా కేటీఆర్ వణికిపోతున్నాడు. లాయర్ లేకుండా ఏసీబీ ముందుకు వెళ్లలేక పలాయన చిత్తగించాడు..ఏసీబీ అధికారుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఆయన పారిపోయాడన్నారు. కేటీఆర్ ఎన్ని వేషాలు వేసినా ఊచలు లెక్కపెట్టడం ఖాయ మన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయాల్సిన కర్మ మా ముఖ్యమంత్రి కి పట్టలేదు..బరాబర్ ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తున్నం. అన్నారురైతు భరోసా ఇస్తామని తేల్చిచెప్పినం.. మాట తప్పం..కేటీఆర్ అరెస్ట్ నుంచి ప్రజలను డైవర్ట్ చేయడానికి ధర్నాల పేరుతో బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందన్నారు. ఎన్ని వేషాలు వేసినా తెలంగాణ ప్రజలు నమ్మరన్నారు.

## చేగుంట నార్సింగ్ మండలాలకు అభివృద్ధి నిధులు మంజూరు

### చేయించిన దుబ్బాక ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వీణ,చేగుంట**

చేగుంట మరియు నార్సింగ్ మండలలో సీసీ రోడ్లు మంజూర్ అయిన సందర్భంగా అలాగే పలు అభివృద్ధిలి కార్యక్రమాలపై చేగుంట లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు ఆయన మాట్లాడుతూ చేగుంట నార్సింగ్ మండలనికి 1.95 లక్ష రూపాయల సుమారు 2 కోట్లు రూపాయల నిధులను మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ గారి చొరవతో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు మంజూరు చేయించారు దీనిని %ఎశ్రీఖ% కొత్త ప్రభాకర్ రెడ్డి తనే మంజూరు చేయించినట్టుగా సోషల్ మీడియా లో ప్రచారం చేస్తున్నారు %ఎశ్రీఖ% మంజూరు చేయిస్తే మీరు చేయించిన లెటర్ చూపించాలని లేదంటే దుబ్బాక ప్రజలకు క్షమాపణ చెప్పి %ఎశ్రీఖ% పదివికి రాజీనామా చేయాలని అన్నారు, మున్ముందు అన్ని గ్రామాల అభివృద్ధికి చొరువ తీసుకొని ముందుకు తీసుకెళ్తామని రానున్న స్థానిక ఎన్నికలలో మా కార్యకర్తల గెలుపుకు తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ నార్సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ మొజామీల్ ఓబిసి సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు పిసెర్మేన్ సోమ వెంకటేష్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహుమద్ తాయబ్ చేగుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్ దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సాయి కుమార్ గౌడ్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ కౌంశెట్టి సతీష్ వివిధ గ్రామ అద్యక్షులు నార్సింగ్ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు,



## గాంధీ భవన్ పై బీజేపీ నాయకుల దాడిని ఖండించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి

**తెలంగాణా వీణా హైదరాబాద్**

గాంధీ భవన్ పై బీజేపీ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమని స్పోర్ట్స్ అతారిటీ చైర్మెన్ శివసేనా రెడ్డి తెలిపారు. గాంధీ భవన్ పై దాడిని ఖండించాల్సిన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సమర్థించడం సిగ్గుచేటుఇలాంటి దాడులు చేయడం మంచి పద్ధతి కాదు. అన్నారుఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ పై బీజేపీ నేత రమేష్ బిదూరి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఖండించలేదు. ప్రియాంకా గాంధీ పై రమేష్ బిదూరి చేసిన అనుచిత వ్యాఖ్యల కు నిరసన గా యూత్ కాంగ్రెస్ నిరసన చేపట్టారు. నిరసన చేస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలపై దాడి చేసి మాపై దాడి చేశామని బీజేపీ నాయకులు అంటున్నారు. ప్రియాంకా గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రమేష్ బిదూరి ని వెంటనే బీజేపీ నుండి సస్పెండ్ చేయాలన్నారు. ప్రియాంకా గాంధీ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## బిజెపి కార్యాలయం పై దాడి హేమమైన చర్య బిజెపి నాయకులు మణి

**తెలంగాణ వీణ, హైదరాబాద్....**



బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం మహంకాళి సికింద్రాబాద్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ గడ్డం మని స్వామి గౌడ్ (మణి) పేర్కొన్నారు. మంగళవారం నాంపల్లిలోని బిజెపి కార్యాలయం పై యూత్ కాంగ్రెస్ నేతల దాడి సందర్భంగా మణి సికింద్రాబాద్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఇది పిరికిపిందల చర్య అని, ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలను బిజెపి చూస్తూ ఊరుకో దన్నారు. తమ పార్టీ నాయకులు తలుచుకుంటే ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. తమ కార్యాలయం పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణవీణ
జనరల్
08 బుధవారం, జనవరి 2025

# దీపా దాస్ మున్షికి కాంగ్రెస్ ఇంచార్జి సునీల్ కుమార్ సన్మానం

**తెలంగాణవీణ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

మోర్తాడ్ ప్రజా నిలయములో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపాదాస్ మున్షి, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సన్మానించి, స్వాగతించారు.



# ఆటో బోల్తపడి ఒకరు మృతి పలువురికి గాయాలు

**తెలంగాణవీణ న్యూస్ జనవరి 7 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని గిర్నూర్ గ్రామాస్తులు దేగమ లోని అడెల్లి పోచమ్మ వద్ద పండుగ చేసుకొని తిరిగి వచ్చేటపుడు దేగామ విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర మూలమాలు వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడింది మహిళ అడెళ్ళ మృతి చెందినది పలువురుకి గాయాలు అయ్యాయి ఒకరి పరిస్థితి విషమంగా ఉందని గాయపడిన వారిని అంబులెన్స్ లో రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అప్పారావు తెలిపారు




# నఫ్రత్ చోడో - నిజామాబాద్ జోడో.. స్థానిక సంస్థ ఎన్నికల్లో 90 శాతం సీట్లు గెలిపించాలి

## కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి దీపా దాస్ మున్షి

**తెలంగాణవీణ న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

రాహుల్ గాంధీ నఫ్రత్ చోడో - భారత్ జోడో నినాదానికి సంఘీభావంగా నఫ్రత్ చోడో - నిజామాబాద్ జోడో అని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి పేర్కొన్నారు. జమాబాద్ పార్లమెంటరీ స్థాయి కాంగ్రెస్ సమావేశము బీచ్పల్లి కెఎన్ఆర్ గార్డెన్లో జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించి స్థానిక సంస్థల ఎన్నికల వైపు కార్యోన్ముఖులను చేశారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో 90 శాతం సీట్లు గెలిపించాలని దిశ నిర్దేశం చేశారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయించనున్నట్లుగా తెలిపారు. మతం పేరిట బీజేపీ 8 ఎమ్మెల్యే 8 ఎంపీ స్థానాలు గెలిచారు. కేంద్రం నుంచి తీసుకొచ్చిన నిధులు మాత్రం శూన్యం. బీజేపీ విధ్వంసానికి ఎదురొడ్డి రాహూల్ గాంధీ వెళుతున్నారు. దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని రాహుల్ గాంధీ బలంగా పోరాడుతున్నారు. 65 ఏళ్ల పాలనలో ముఖ్యమంత్రులు చేసిన అప్పు కంటే..పదేళ్లలో కేసిఆర్ 7 లక్షలకు పైగా కోట్ల అప్పు చేసిండు. రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేసే లక్ష్యంగా అందరం అహర్నిశలు కృషి చేయాల్సిన అవసరం ఉంది. టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, ప్రోటోకాల్ ఇన్ ఛార్జ్ వేణుగోపాల్, ఇన్ ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ, డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, చైర్మన్ అన్వేష్ రెడ్డి, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గం ఇన్చార్జిలు ముత్యాల సునీల్ కుమార్, వినయ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమ లక్ష్యంగా మార్కెట్ కమిటీలు: మంత్రి జూపల్లి కృష్ణారావు

**తెలంగాణవీణ న్యూస్ ప్రతినిధి కామారెడ్డి**

రైతు సంక్షేమం లక్ష్యంగా మార్కెట్ కమిటీలు చిత్తశుద్ధితో కృషి చేయాలని రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఆయన, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి, కామారెడ్డి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ధర్మగొని లక్ష్మీ రాజా గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి కృషి చేయాలని, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న గిట్టుబాటు ధర పట్ల అవగాహన కల్పించాలని, రైతులకు సబ్సిడీ విత్తనాల మొదలు ఎరువులు రుణాలు సకాలంలో అందేలా తమ వంతు కృషి చేయాలని అన్నారు. రైతు ధాన్యానికి సరైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి వారికి గిట్టుబాటు ధర అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ పథకాలను రైతులకు విస్తృతంగా ప్రచారం చేసి రైతుకు ధాన్యం దిగుబడి పెంచేలా గిట్టుబాటు ధర అందేలా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతు రుణాల మాఫీ చేసిందని, రైతుకు గిట్టుబాటు ధర కల్పించిందని, ఈనెల 26న రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు.




# కాంగ్రెస్ అంటేనే కన్నింగ్

## హామీల అమలుకు వంద కొర్రీలు

## : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 7 (తెలంగాణవీణ):**



కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో అర్థ గ్యారెంటీ అమలు, మిగతా గ్యారెంటీలకు అరవై షరతులు అని ఎద్దేవా చేశారు. అబద్ధాల కాంగ్రెస్‌లో అన్ని అరకొర గ్యారంటీలు, అర్థ సత్యాలే అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అమలవుతున్నది ఒకే ఒక్క గ్యారంటీ.. అది మోసం అంటూ ఫైరయ్యారు. తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహానికి సంబంధించిన నిరసన సెగ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయానికి తాకిందని చెప్పారు. రైతు డిక్లరేషన్‌ను ఎలా అమలుచేస్తున్నారో వివరించేందుకు తెలంగాణకు ఎందుకు రావడం లేదని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. రైతు భరోసాపై తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొంటూ ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం గేటుకు గుర్తుతెలియని వ్యక్తులు పోస్టర్లు అంటించారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సందర్భంగా రైతు భరోసాగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని, ఇప్పుడు దానిపై కాంగ్రెస్ యూ టర్న్ తీసుకున్నదని పేర్కొన్నారు. 2024లో రైతులకు పెట్టుబడి సాయంగా విడుదల చేసింది గుండు సున్నానే అంటూ రాశారు. ఎకరాకు రూ.12 వేలు ఇస్తామంటూ రూ.15 వేలపై సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారని పోస్టర్లలో తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్‌కు హైకోర్టు షాక్

## ఎసిబి కేసులో క్వాష్ పిటిషన్ కొట్టివేత

## విచారణకు ఎసిబికి అనుమతించిన హైకోర్టు

**హైదరాబాద్,జనవరి7(తెలంగాణవీణ):**

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 31న ఇరువైపుల వాదనలు ముగించిన హైకోర్టు.. మంగళవారం తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది. ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల పాటు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చిస్తున్నారు. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించారు. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది




సిద్దార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్ధిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. ఫార్ములా-ఈ కార్ల రేసు నిర్వహణపై జరిగిన ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఫార్ములా -ఈ ఆపరేషన్స్ సంస్థ సంతకాలు చేశాయని ఆయన వాదించారు. పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ మేరకు పలు హైకోర్టు తీర్పులను సిద్దార్థ్ దవే ప్రస్తావిస్తూ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు. ఈ కేసులో ఏసిబి వాదనలు పరిగణలోకి తీసుకున్న హైకోర్టు కొద్దిసేపటిక్రితమే కెటిఆర్ క్వాష్ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కాగా, సోమవారం ఏసిబి విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. కెటిఆర్ డుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. తన లాయర్ ను ఏసిబి కార్యాలయంలోకి అనుమతించకపోవడంతో ఆయన విచారణకు హాజరవ్వకుండానే తిరిగి వెళ్లిపోయారు. దీంతో విచారణకు హాజరవ్వాలని మరోసారి ఎసిబి అధికారులు కెటిఆర్ కు నోటీసులు ఇచ్చింది.మరోవైపు, ఇదే కేసులో ఇవాళ ఈడీ విచారణ పిలవగా.. తనకు సమయం కావాలని కెటిఆర్ కోరారు. దీంతో ఆయనకు కొంత సమయం ఇస్తున్నట్లు తెలిపింది.

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

**హైదరాబాద్,జనవరి7 (తెలంగాణవీణ):**

దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ప్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు.అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ బహిరంగ విచారణ సైతం కొనసాగుతోందన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వ లేదని స్పష్టం చేశారు. ఈ కేసు ఇంకా కొనసాగుతుందన్నారు. తాను మంత్రి అయిన తర్వాత.. మా జిల్లా మాజీ మంత్రి తాను ఎదురు పడలేదన్నారు. అసలు ఉన్నాడా? లేడా అన్నట్లుగా ఉందన్నారు. ఫార్ములా కార్ల రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు.. ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. తనకు గడువు ఇవ్వాలని ఈడీని ఆయన కోరారు. దీంతో జనవరి 16వ తేదీన హాజరుకావాలని కేటీఆర్‌ను ఆదేశించారు.

# విశ్వవేదికపై తెలంగాణ క్రీడారంగం

## స్పోర్ట్స్ వర్సిటీతో అభివృద్ధికి యత్నం - ప్రపంచ దేశాల్లో నైపుణ్యాల పరిశీలన

### సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేయనున్న రేవంత్

**హైదరాబాద్,జనవరి 7(తెలంగాణవీణ):**

తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో కీలకమైన అడుగులు వేయబోతోంది. క్రీడా వర్సిటీ కోసం చేస్తున్న యత్నాలు ఫలిస్తే తెలంగాన క్రీడారంగంలో దూసుకుపోవడం ఖాయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, దేశంలోని అత్యంత ఆధునిక స్థాయిలో లక్ష మంది కూర్చునే సామర్థ్యం కలిగిన భారీ స్టేడియాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఫ్యూచర్‌సిటీలో లేదా మరో ప్రాంతంలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ స్టేడియంలో అత్యాధునిక సాంకేతికతతో క్రికెట్, ఫుట్‌బాల్ వంటి వివిధ క్రీడలకు అనువైన మైదానాలను రూపొందిస్తారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, మౌలిక సదుపాయాలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా మార్చాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టిగా ఉంది. దీనికి సంబంధించిన ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. ప్రస్తుతం గుజరాత్‌లోని మోతేరా స్టేడియం దేశంలోనే అతిపెద్దది, 1.32 లక్షల మంది సామర్థ్యంతో ఉంది. తెలంగాణలో నిర్మించబోయే ఈ కొత్త స్టేడియం గుజరాత్ స్థాయికి తగ్గదిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మైదానం అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లు, ఐపీఎల్ మ్యాచ్‌లకు కేంద్రంగా మారుతుందని అంచనా. క్రీడాభివృద్ధిపై మరింత అవగాహన పొందేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 15, 16 తేదీల్లో ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతున్నారు. అక్కడి క్రీడా మైదానాలు, శిక్షణా విధానాలు, ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల




నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. తెలంగాణలో ఇప్పటికే 760 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేశారు. దీనికి తోడు ఇప్పుడు ఈ భారీ ప్రాజెక్ట్ రాష్ట్ర క్రీడారంగానికి దిశానిర్దేశర చేయనుంది. క్రీడలకు సంబంధించిన ప్రణాళికలు, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ, సమగ్ర విధానం అమలులోకి తెచ్చే యోచనలో ఉంది. 20-24 తేదీల్లో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులపై కూడా చర్చించనున్నారు. తెలంగాణ క్రీడా రంగానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ అయిన ఈ స్టేడియం, రాష్ట్రాన్ని క్రీడా భవిష్యత్తు కేంద్రంగా మార్చేందుకు సహాయపడుతుదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# క్షీణించిన ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం

## ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం

**పట్నా,జనవరి 7(తెలంగాణవీణ):**

ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం క్షీణించడంతో ఆయనను ఆస్పత్రికి తరలించారు. బీపీఎస్సీ వ్యవహారంలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను సోమవారం పోలీసులు భగ్నం చేసి.. అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఆయన షరతులు లేని బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా నాలుగు రోజుల పాటు నిరాహార దీక్ష చేయడంతో ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం క్షీణించిందని.. ఆయనను పట్నాలోని ఆస్పత్రికి తరలించామని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రశాంత్ కిశోర్ జనవరి 2న గాంధీ మైదానంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. గత రెండు వారాలుగా బీపీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నా, ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రావట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రశాంత్ కిశోర్ చట్టవిరుద్ధంగా నిరసన చేపట్టారని ఆరోపిస్తూ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి.. కోర్టు ముందు హాజరుపరిచారు. మళ్లీ ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని హెచ్చరిస్తూ న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతో ప్రశాంత్ దాన్ని తిరస్కరించారు. దీంతో ఆయన్ను బ్యూరో సెంట్రల్ జైలుకు తరలించారు. అనంతరం కోర్టు షరతులు లేని బెయిల్ మంజూరుచేయడంతో సోమవారం రాత్రి జైలు నుంచి విడుదలయ్యారు. పోలీసులు దీక్షను భగ్నం చేసిన అనంతరం తనను ఎక్కడికి తీసుకువెళు న్నారనే విషయం తెలియజేయలేదని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు పోలీసు వాహనంలోనే కూర్చోబెట్టి వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లారన్నారు. సరైన పత్రాలు లేకుండానే తనను కోర్టు నుంచి పోలీసులు తీసుకెళ్లారని పేర్కొన్నారు.

# నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం

## భూకంప తీవ్రతతో 36మంది మృత్యువాత

**న్యూఢిల్లీ,జనవరి 7(తెలంగాణవీణ):**

నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం వచ్చింది. భూకంప తీవ్రతతో 36మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం. మంగళవారం ఉదయం ఇక్కడ భూకంపం సంభవించడంతో రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.1గా రికార్డు అయింది. కొన్ని క్షణాల పాటు ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. ఈ విపత్తుతో ఇప్పటి వరకు సుమారు 36 మంది చనిపోయిగా.. మరో 38 మంది తీవ్రంగా గాయపడినట్లు చైనా అధికారిక మీడియా తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందని చెప్పుకొచ్చింది. కాగా, నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో ఉదయం 6.35 గంటలకు ఈ భూకంపం ఏర్పడింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. దీని తీవ్రతతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ సహా పలు జిల్లాల్లో భూ ప్రకంపనలు నెలకొన్నాయి. ఈ ప్రకంపనల ధాటికి ప్రజలు భయంతో బయటకు పరుగులు పెడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక, ఈ భూ ప్రకంపనలతో భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపై కూడా స్వల్పంగా కనిపించింది. ఢిల్లీ-ఎన్సీఆర్, పశ్చిమ బెంగాల్, బిహార్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్లు తెలుస్తుంది. అటు చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ భూ ప్రకంపనలు సంభవించినట్లు టాక్. డ్రాగన్ కంట్రీలో భూకంప తీవ్రత 6.8గా నమోదు అయింది. కాగా, నేపాల్‌లో తరచూ భారీ భూకంపాలు వస్తుంటాయి. 2015 ఏప్రిల్‌లో ఇక్కడ 7.8 తీవ్రతతో భూకంపం సంభవించడంతో దాదాపు 9వేల మంది మరణించారు.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్

**హైదరాబాద్,జనవరి 7 (తెలంగాణవీణ):**

ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మంగళవారం కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని పిటిషన్‌లో కోరింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర



అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన రేవంత్ సర్కార్.. కేటీఆర్ కంటే ముందుగానే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# గరికపాటిపై అభ్యంతరక ప్రచారాలు

## చట్టప్రకారం చర్యలు తప్పవని బృందం హెచ్చరిక

**హైదరాబాద్,జనవరి 7(తెలంగాణవీణ):**

ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఆయన బృందం స్పందించింది. కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న దుష్ప్రచారం ఆయన కుటుంబసభ్యులతో పాటు అభిమానులను కలత పెడుతోందని తెలిపింది. ఈ మేరకు గరికపాటి సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. 'ఇటీవల కొందరు వ్యక్తులు, కొన్ని యూట్యూబ్ ఛానళ్లు తప్పుడు ప్రచారంతో పరువు తీస్తున్నారు. గరికపాటిపై వారు చేసిన ఆరోపణలన్నీ నిరాధారం.. సత్యదూరం. వేర్వేరు ఘటనల్లో ఎవరెవరికో చెప్పని క్షమాపణలు చెప్పినట్లుగా పేర్కొంటూ ఆయన గౌరవానికి భంగం కలిగించేలా ప్రచారం చేస్తున్నారు. అంతటితో ఆగకుండా పారితోషికాలు, ఆస్తుల విషయంలో కూడా అసత్య ప్రచారం జరుగుతోంది. వీటన్నింటినీ మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ విషయంలో తప్పుడు ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానళ్లు, సంస్థలపై క్రిమినల్, పరువు నష్టం కేసులు వేస్తాం. ఇకపై అలాంటి దుష్ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని పేర్కొన్నారు.



# సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలో ఖాళీలు

## 65 ఐ.టి, రెండు పీఆర్ఓ ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్,జనవరి 7(తెలంగాణవీణ):**

తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో 65 ఐ.టి. ఇన్స్ట్రక్టర్, ఇద్దరు పీఆర్ఓ పోస్టులను భర్తీ చేయడానికి నేటి నుండి ఈనెల 10 వతేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు గురుకుల విద్యాలయాల సంస్థ ప్రకటించింది. ఐ.టి. ఇన్స్ట్రక్టర్లకు ఎంటెక్, బీటెక్, ఎంసీఏ లలో కంప్యూటర్స్ పూర్తి చేసిన వారు, పీఆర్ఓ పోస్టులకు జర్నలిజంలో డిగ్రీ పూర్తి చేసి కనీసం పది సంవత్సరాల అనుభవం ఉన్నవారు దరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టులకు ఆసక్తి చూపే అభ్యర్థులు ఈనెల 10 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా మాసబ్ ట్యాంక్ లోని దేశోద్ధారక భవన్ తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యాలయంలో దరకాస్తుఫారాలను పొంది అప్లై చేయాలని, మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సంస్థ నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

# దాచేపల్లి వద్ద పట్టాలు తప్పిన గూడ్స్

**పల్నాడు,జనవరి 7(తెలంగాణవీణ):**

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనివాసపురం వద్ద మంగళవారం ఉదయం గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో గుంటూరు- హైదరాబాద్ మధ్య నడవాల్సిన రైళ్ళ ను అధికారులు విజయవాడ మీదుగా దారి మళ్లించారు. విష్ణుపురం రాశి సిమెంట్ ఫ్యాక్టరీకి లోడింగ్ కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. రైల్వే పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు.

# రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై అక్రమంగా కేసు

## రేవంత్‌రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు : కిశోర్‌గౌడ్

**హైదరాబాద్,జనవరి 7 (తెలంగాణవీణ):**



కేవలం రాజకీయ కక్షతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తప్పుడు కేసులు పెడుతున్నదని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె.కిశోర్ గౌడ్ ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక పోవడంతో వారి ఆగ్రహం నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలతో అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కిశోర్ గౌడ్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దుర్మార్గాలను ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని, ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేంతవరకూ కేటీఆర్ నాయకత్వంలో నిరంతర పోరాటం చేస్తామన్నారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. కాగా, ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరిం చుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేపట్టారు.

# తమీమ్ ఇక్బాల్ అద్భుతమైన ఇన్నింగ్స్


## 48 బంతుల్లో 86 పరుగులతో అజేయ ఇన్నింగ్స్

బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం టీ20 లీగ్ హవా నడుస్తోంది. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌తో సహా ప్రపంచంలోని అనేక మంది ఆటగాళ్ళు పాల్గొంటున్న టీ20 లీగ్ అక్కడ తుది స్థాయికి చేరుకుంది. జనవరి 6న బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో రెండు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. అందులో ఒక జట్టు కెప్టెన్ 16 జట్లతో ఆడిన అనుభవం ఉంది. ఈ మ్యాచ్ ఫార్చ్యూన్ బరిషల్ వర్సెస్ దర్బార్ రాజ్‌షాహీ జట్టు మధ్య జరిగింది. ఫార్చ్యూన్ బారిసల్ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్‌కు 16 జట్లతో ఆడిన అనుభవం ఉంది. ఈ మ్యాచ్‌లో తమీమ్ అనుభవం అతని జట్టుకు చాలా ఉపయోగకరంగా మారింది. దాని కారణంగా అతని జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తమీమ్ ఇక్బాల్ తన జట్టుకు ద్విపాత్రాభినయం చేసి ముందుండి నడిపించాడు. ఓపెనర్‌గా వచ్చిన అతను తన జట్టు కోసం మ్యాచ్‌ను ముగించాడు. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడుతూనే, కెప్టెన్‌గా తన బాధ్యతను కూడా నెరవేర్చాడు. తమీమ్ ఇక్బాల్ రాజ్‌షాహీ జట్టుపై ఫార్చ్యూన్ బరిషల్‌కు సిక్సర్‌తో విజయాన్ని అందించాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన రాజ్‌షాహి జట్టు ఫార్చ్యూన్ బరిషాల్‌పై 20 ఓవర్లలో 169 పరుగుల విజయలక్ష్యంతో నిర్దేశించు కుంది. దీనిని ఛేదించేందుకు బ్యాటింగ్ ప్రారంభించిన తమీమ్ ఇక్బాల్ 48 బంతుల్లో 86 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. 179 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో ఆడిన అతని ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. తమీమ్ బ్యాట్ నుంచి వచ్చిన మూడో సిక్సర్ జట్టు గెలుపు స్క్రిప్ట్‌ను రచించింది. బంగ్లాదేశ్ దిగ్గజ ఆటగాళ్లలో తమీమ్ ఇక్బాల్ పేరు కూడా ఉంది. అతను తన దేశం తరపున అత్యధిక పరుగులు, అత్యధిక అంతర్జాతీయ సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్. బంగ్లాదేశ్ సీనియర్ జట్టు తరపున క్రికెట్ ఆడడమే కాకుండా, మరో 15 జట్లకు క్రికెట్ ఆడిన అనుభవం ఉంది. అందులో ఒకటి ఫార్చ్యూన్ బరిషల్.



# ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమైన శ్రేయాస్ అయ్యర్

వచ్చే నెల నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ సందడి మొదలుకానుంది. టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమవుతుంది. దీని కోసం జట్లను ప్రకటించడానికి చివరి తేదీ జనవరి 12గా ఐసీసీ నిర్ణయించింది. ఈ ఐసీసీ టోర్నీకి భారత జట్టును కూడా త్వరలో ప్రకటించనున్నారు. కానీ, దేశవాళీ టోర్నీల్లో నిరంతరం రాణిస్తున్న ఆ ఆటగాడికి అందులో అవకాశం దక్కుతుందా అనేది పెద్ద ప్రశ్నగా మారింది. అతను ఇప్పటివరకు 5 టోర్నమెంట్లలో 1341 పరుగులు చేశాడు. అవును, ఇంతకుముందు గాయాలు, పేలవమైన ఫామ్‌తో ఆకట్టుకుంటోన్న శ్రేయాస్ అయ్యర్ గురించి మాట్లాడుతున్నాం. కానీ, 2024-25 దేశవాళీ సీజన్ బరిలోకి దిగిన శ్రేయాస్ అయ్యర్.. పరుగుల వర్షం కురిపిస్తున్నాడు. ఏది ఏమైనా వైట్ బాల్ క్రికెట్‌లో టీమిండియాకు శ్రేయాస్ అయ్యర్ ఫస్ట్ లైన్ ప్లేయర్. అతను ఇప్పుడు ఉన్న ఫామ్‌ను చూస్తుంటే, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం దావా వేస్తున్నట్లేనని తెలుస్తోంది. అయ్యర్ ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నాడు. అక్కడ అతని బ్యాట్ పరుగులు చేయడం లేదు. విజయ్ హజారే ట్రోఫీలో ఇప్పటివరకు ఆడిన 5 ఇన్నింగ్స్‌ల్లో శ్రేయాస్ అయ్యర్ 325 సగటుతో 325 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 2 అర్ధ సెంచరీలు సాధించాడు. ప్రస్తుత విజయ్ హజారే ట్రోఫీ సీజన్‌లో అతని అత్యుత్తమ స్కోరు 137 పరుగులుగా నిలిచింది. కానీ, ఇది కేవలం టోర్నీ మాత్రమే. ఇంతకు ముందు ఆడిన ఇతర టోర్నీల్లోనూ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ ఇలాగే ఉంది. రంజీ ట్రోఫీ అయినా, అతను 4 మ్యాచ్‌ల్లో 5 ఇన్నింగ్స్‌లలో 90.40 సగటుతో 2 సెంచరీలతో సహా 452 పరుగులు చేశాడు. ఈ రెండు సెంచరీల్లో డబుల్ సెంచరీ కూడా ఉంది.రంజీతో పాటు, సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో శ్రేయాస్ అయ్యర్ 8 ఇన్నింగ్స్‌లలో 188.52 స్ట్రైక్ రేట్‌తో 345 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అయ్యర్ 1 సెంచరీ, 1 అర్ధ సెంచరీ సాధించాడు. శ్రేయాస్ అయ్యర్ దులీప్ ట్రోఫీలో 3 మ్యాచ్‌ల్లో 154 పరుగులు చేయగా, ఇరానీ ట్రోఫీలో 1 మ్యాచ్‌లో 65 పరుగులు చేశాడు. ఈ రెండు టోర్నీల్లోనూ అతడు సెంచరీ చేయలేదు. ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లో ఆడిన ఈ ఐదు టోర్నీల్లో శ్రేయాస్ అయ్యర్ చేసిన పరుగులను జోడిస్తే, అతని మొత్తం 1341 పరుగులు అవుతుంది. అయితే, ఈ సంఖ్య మరింత పెరగవచ్చు. ఎందుకంటే, విజయ్ హజారే ట్రోఫీలో శ్రేయాస్ అయ్యర్ ఆట కొనసాగుతోంది. విజయ్ హజారే ట్రోఫీ అనేది వైట్ బాల్ టోర్నమెంట్, అందులో అతను ప్రదర్శించిన ప్రదర్శన ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపికయ్యేలా చేస్తుందని తెలుస్తోంది.





# తమీమ్ ఇక్బాల్ అద్భుతమైన ఇన్నింగ్స్

## 48 బంతుల్లో 86 పరుగులతో అజేయ ఇన్నింగ్స్

బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం టీ20 లీగ్ హవా నడుస్తోంది. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌తో సహా ప్రపంచంలోని అనేక మంది ఆటగాళ్ళు పాల్గొంటున్న టీ20 లీగ్ అక్కడ తుది స్థాయికి చేరుకుంది. జనవరి 6న బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో రెండు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. అందులో ఒక జట్టు కెప్టెన్ 16 జట్లతో ఆడిన అనుభవం ఉంది. ఈ మ్యాచ్ ఫార్చ్యూన్ బరిషల్ వర్సెస్ దర్బార్ రాజ్‌షాహీ జట్టు మధ్య జరిగింది. ఫార్చ్యూన్ బారిసల్ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్‌కు 16 జట్లతో ఆడిన అనుభవం ఉంది. ఈ మ్యాచ్‌లో తమీమ్ అనుభవం అతని జట్టుకు చాలా ఉపయోగకరంగా మారింది. దాని కారణంగా అతని జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తమీమ్ ఇక్బాల్ తన జట్టుకు ద్విపాత్రాభినయం చేసి ముందుండి నడిపించాడు. ఓపెనర్‌గా వచ్చిన అతను తన జట్టు కోసం మ్యాచ్‌ను ముగించాడు. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడుతూనే, కెప్టెన్‌గా తన బాధ్యతను కూడా నెరవేర్చాడు. తమీమ్ ఇక్బాల్ రాజ్‌షాహీ జట్టుపై ఫార్చ్యూన్ బరిషల్‌కు సిక్సర్‌తో విజయాన్ని అందించాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన రాజ్‌షాహి జట్టు ఫార్చ్యూన్ బరిషాల్‌పై 20 ఓవర్లలో 169 పరుగుల విజయలక్ష్యంతో నిర్దేశించుకుంది. దీనిని ఛేదించేందుకు బ్యాటింగ్ ప్రారంభించిన తమీమ్ ఇక్బాల్ 48 బంతుల్లో 86 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. 179 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో ఆడిన అతని ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. తమీమ్ బ్యాట్ నుంచి వచ్చిన మూడో సిక్సర్ జట్టు గెలుపు స్క్రిప్ట్‌ను రచించింది. బంగ్లాదేశ్ దిగ్గజ ఆటగాళ్లలో తమీమ్ ఇక్బాల్ పేరు కూడా ఉంది. అతను తన దేశం తరపున అత్యధిక పరుగులు, అత్యధిక అంతర్జాతీయ సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్. బంగ్లాదేశ్ సీనియర్ జట్టు తరపున క్రికెట్ ఆడడమే కాకుండా, మరో 15 జట్లకు క్రికెట్ ఆడిన అనుభవం ఉంది. అందులో ఒకటి ఫార్చ్యూన్ బరిషల్.




# ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమైన శ్రేయాస్ అయ్యర్

వచ్చే నెల నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ సందడి మొదలుకానుంది. టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమవుతుంది. దీని కోసం జట్లను ప్రకటించడానికి చివరి తేదీ జనవరి 12గా ఐసీసీ నిర్ణయించింది. ఈ ఐసీసీ టోర్నీకి భారత జట్టును కూడా త్వరలో ప్రకటించనున్నారు. కానీ, దేశవాళీ టోర్నీల్లో నిరంతరం రాణిస్తున్న ఆ ఆటగాడికి అందులో అవకాశం దక్కుతుందా అనేది పెద్ద ప్రశ్నగా మారింది. అతను ఇప్పటివరకు 5 టోర్నమెంట్లలో 1341 పరుగులు చేశాడు. అవును, ఇంతకుముందు గాయాలు, పేలవమైన ఫామ్‌తో ఆకట్టుకుంటోన్న శ్రేయాస్ అయ్యర్ గురించి మాట్లాడుతున్నాం. కానీ, 2024-25 దేశవాళీ సీజన్ బరిలోకి దిగిన శ్రేయాస్ అయ్యర్.. పరుగుల వర్షం కురిపిస్తున్నాడు. ఏది ఏమైనా వైట్ బాల్ క్రికెట్‌లో టీమిండియాకు శ్రేయాస్ అయ్యర్ ఫస్ట్ లైన్ ప్లేయర్. అతను ఇప్పుడు ఉన్న ఫామ్‌ను చూస్తుంటే, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం దావా వేస్తున్నట్లేనని తెలుస్తోంది. అయ్యర్ ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నాడు. అక్కడ అతని బ్యాట్ పరుగులు చేయడం లేదు. విజయ్ హజారే ట్రోఫీలో ఇప్పటివరకు ఆడిన 5 ఇన్నింగ్స్‌ల్లో శ్రేయాస్ అయ్యర్ 325 సగటుతో 325 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 2 అర్ధ సెంచరీలు సాధించాడు. ప్రస్తుత విజయ్ హజారే ట్రోఫీ సీజన్‌లో అతని అత్యుత్తమ స్కోరు 137 పరుగులుగా నిలిచింది. కానీ, ఇది కేవలం టోర్నీ మాత్రమే. ఇంతకు ముందు ఆడిన ఇతర టోర్నీల్లోనూ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ ఇలాగే ఉంది. రంజీ ట్రోఫీ అయినా, అతను 4 మ్యాచ్‌ల్లో 5 ఇన్నింగ్స్‌లలో 90.40 సగటుతో 2 సెంచరీలతో సహా 452 పరుగులు చేశాడు. ఈ రెండు సెంచరీల్లో డబుల్ సెంచరీ కూడా ఉంది.రంజీతో పాటు, సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో శ్రేయాస్ అయ్యర్ 8 ఇన్నింగ్స్‌లలో 188.52 స్ట్రైక్ రేట్‌తో 345 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అయ్యర్ 1 సెంచరీ, 1 అర్ధ సెంచరీ సాధించాడు. శ్రేయాస్ అయ్యర్ దులీప్ ట్రోఫీలో 3 మ్యాచ్‌ల్లో 154 పరుగులు చేయగా, ఇరానీ ట్రోఫీలో 1 మ్యాచ్‌లో 65 పరుగులు చేశాడు. ఈ రెండు టోర్నీల్లోనూ అతడు సెంచరీ చేయలేదు. ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లో ఆడిన ఈ ఐదు టోర్నీల్లో శ్రేయాస్ అయ్యర్ చేసిన పరుగులను జోడిస్తే, అతని మొత్తం 1341 పరుగులు అవుతుంది. అయితే, ఈ సంఖ్య మరింత పెరగవచ్చు. ఎందుకంటే, విజయ్ హజారే ట్రోఫీలో శ్రేయాస్ అయ్యర్ ఆట కొనసాగుతోంది. విజయ్ హజారే ట్రోఫీ అనేది వైట్ బాల్ టోర్నమెంట్, అందులో అతను ప్రదర్శించిన ప్రదర్శన ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపికయ్యేలా చేస్తుందని తెలుస్తోంది.

# ఆస్కార్ 2025..

# ఉత్తమ చిత్రాల కేటగిరిలో ఐదు సినిమాలివే...

ఆస్కార్ 2025 97వ అకాడమీ అవార్డ్స్ ఈవెంట్ ( ఆస్కార్ 2025)కు కేవలం రెండు నెలల సమయం ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఈ ఏడాది ఆస్కార్‌లకు అర్హత సాధించిన 323 చలన చిత్రాల జాబితాను ప్రకటించింది. వీటిలో 207 సినిమాలు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ చిత్రం కేటగిరీలో అర్హత సాధించాయి. ఈ జాబితాలో ఐదు భారతీయ సినిమాలు అర్హత సాధించడం విశేషం.

భారతీయ సినిమాల జాబితా:

కంగువ (తమిళం)

ఆడుజీవితం (ది గోట్ లైఫ్)-హిందీ

సంతోష్ (హిందీ)


స్వతంత్ర్య వీర్ సావర్కర్ (హిందీ)

ోాశ్రీశ్రీ ఔవ ×ఋఃస్త్రఱఅవ ఖం ాఱస్త్రష్ట్ర( మలయాళం-హిందీ)

+అతీశ్రీం ఒఱశ్రీశ్రీ ఎవ +అతీశ్రీం (హిందీ-ఇంగ్లీష్)

ఈ నామినేషన్లకు ఓటింగ్ రేపటి నుంచి షురూ కానుంది. ఈ ప్రక్రియ జనవరి 12 వరకు ముగియనుంది. అకాడమీ ఫైనల్ నామినేషన్స్‌ను జనవరి 17న ప్రకటించనుంది. 97వ ఆస్కార్ అవార్డ్ ఈవెంట్-2025 మార్చి 2నలోని డాల్బీ థియేటర్‌లో జరుగనుంది. మరి ఈ జాబితా నుంచి ఏ సినిమా అయినా ఫైనల్ నామినేషన్‌లో చోటు సంపాదించుకుంటుందా..? అని భారతీయ సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.












# గేమ్ ఛేంజర్ నుంచి మరో సాంగ్ రిలీజ్

మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ గేమ్ ఛేంజర్ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా వస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. దిగ్గజ దర్శకుడు శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. అయితే తాజాగా ఈ మూవీ నుంచి మెలోడి సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. "అలికి పూసిన అరుగు మీద కలికి సుందరినై కూసుంటే పలకరించవేంది ఓ దొర. చిలక ముక్కు చిన్ని నా దొరా". అంటూ ఈ మెలోడి ఉండగా.. రామ్ చరణ్ అంజలిపై ఈ పాటను చిత్రీకరించినట్లు తెలుస్తుంది. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. థమన్, ఎస్ రోషిని జేకెవీ కలిసి పాడారు. థమన్ సంగీతం అందించాడు. ఇప్పటికే జరగండి.. జరగండి, ధోప్, రా మచ్చా సాంగ్‌లతో దూసుకుపోతున్న ఈ చిత్రంకి మెలోడి జత కావడంతో సూపర్ హిట్ కాయం అంటున్నారు అభిమానులు.




# ఆంధ్రాకు సినిమాలంటే...

# తెలంగాణకు కల్లు, మటన్ అంటే ప్రాణం : దిల్‌రాజ్

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ హీరోగా నటిస్తున్న చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్‌ను లాంచ్ చేయగా మంచి స్పందన వస్తోంది. ఈ ఈవెంట్‌లో దిల్ రాజు చేసిన కామెంట్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. తెలుగు రాష్ట్రాల్లో సినీ జనాలు సినిమాలను ఏ స్థాయిలో ఆదరిస్తారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రత్యేకించి తెలంగాణలో భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా టాలెంట్ ఉన్న ప్రతీ నటీనటులు, టెక్నీషియన్లకు ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారు. అయితే ఈవెంట్‌లో దిల్ రాజు మాట్లాడుతూ.. 'మావోళ్లకు సినిమా కంటే.. మన దగ్గర సినిమాలు తక్కువ కాబట్టి మీ దగ్గర నుంచి రియాక్షన్ తక్కువ వస్తుందని మా డైరెక్టర్‌కు చెప్పా. ఆంధ్రాకు వెళ్తే సినిమాకు ఒక వైబ్ ఇస్తరు. మన దగ్గర అయితే తెల్ల కల్లు, మటన్‌కు వైబ్ ఇస్తమని (నవ్వుతూ)' అన్నారు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.




# థాయ్‌లాండ్‌కు పయనమైన రజనీకాంత్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. కాగా మంగళవారం తలైవా థాయ్‌లాండ్‌కు పయనమయ్యాడు. ఈ సందర్భంగా చెన్నై ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు తలైవా. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని చెప్పాడు. అంతేకాదు నెక్స్ట్ షెడ్యూల్ జనవరి 13న మొదలు కానుందని.. ఈ షెడ్యూల్ జనవరి 28 వరకు కొనసాగుతుందన్నాడు. ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలోఅమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించినట్టు వార్తలు వచ్చాయని తెలిసిందే. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.





# ఈఫిల్ టవర్ ముందు అడివిశేష్

టాలీవుడ్ యాక్టర్ అడివిశేష్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోతుంది టైటిల్ రోల్ పోషించిన గూఢచారి. ఈ ఫ్రాంఛైజీలో జీ2 కూడా వస్తుందని తెలిసిందే. మేజర్ చిత్రానికి ఎడిటర్‌గా పనిచేసిన వినయ్ కుమార్ సిరిగినీడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా గన్స్ యాక్షన్ మూడ్‌లోకి దిగితే.. అంటూ ఇప్పటికే సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. తాజాగా ఈ చిత్ర టీంలోకి బేబిజాన్ నటి వామికా గబ్బి వచ్చేసింది. మిషన్‌లో భాగంగా సూట్‌లో ఉన్న అడివిశేష్, వామికా ఈఫిల్ టవర్ ముందు కనిపిస్తుండటం తాజా లుక్‌లో చూడొచ్చు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన జీ2 ఫస్ట్ లుక్ పోస్టర్‌తోపాటు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది. అడివి శేష్‌ను సీక్వెల్‌లో స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో చూపిపించబోతున్నట్టు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియోతో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు. జీ2 తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ విడుదల కానుంది.



# శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అర్జున్

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడిన బాలుడు శ్రీతేజ్‌ను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పరామర్శించారు. సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్‌కు చేరుకున్న బన్ని.. అక్కడ చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అల్లు అర్జున్‌తోపాటు తెలంగాణ ఎఫ్‌డీసీ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు కూడా ఉన్నారు. కాగా, అల్లు అర్జున్ హాస్పిటల్ రావడంతో కిమ్స్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written